గయోపాఖ్యానము



అను సద్గ్రంథము

విశాఖపట్టణజిల్లా అనకాపల్లివాసుండగు

బీ. బాలాజీదాసునిచే

హరిదాసుల కుపచరించునటుల వ్రాయబడినది.

ప్రకటనకర్త.

బీ. అమ్మన్న

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు
బీ. కే. స్వామిచే
ముద్రింపబడినది.

తొమ్మిదవ కూర్పు: 500 ప్రతులు.

S/No 318
Acc 6314

Revised

1920

Registered Copy-right.

Price 0-8-0. వెల. రూ 0-8-0.

పొలిశెట్టి రామయ్యగారిచే ప్రకటింపబడిన

శ్రీకన్యకామ్మవారి పాటలు.

యీ గ్రంథమునందు, మన వైశ్యుల ౧౦౨ గోత్రములయొక్క నామములున్ను, యింటిగోత్రములయొక్క నామములున్ను, ఆయా గోత్రముల ప్రవర, ఋషి, వర్ణనీయుల సూత్రములు, తటాకము, తపస్థానము, జపసంఖ్య, క్షేత్రసంఖ్య, దీపసంఖ్య, యిష్టదేవత, దానము, మొదలగు యావత్తు వివరములున్ను విశదముగాగలవు. వివాహసమయములందు యింటిగోత్రముల వగైరా విచారించుకొనుటకు యిది ముఖ్యముగా నుండవలసిన గ్రంథము.

మరియు శ్రీ కన్యకామ్మవారి ఆలయములందును, పీఠములయందును, వివాహసమయములయందు గృహములలో కన్యకామ్మవారి పూజ జేయునపుడున్ను, చదువుకొనుటకుదగిన ౧౦౨ గోత్రములయొక్క లాలిపాటయున్ను అమ్మవారిపుట్టుక లాలిపాటయున్ను, ఆరగింపుపాటలు, జోలపాటలు, లాలిపాటలు. మంగళహారతులు, అమ్మవారి దండకము మొదలగు పాటలు యిదివరకు అచ్చుబడకపోవుటచే యిప్పుడు మేము నూతనముగా అచ్చువేయించినాము. కనుక యీగ్రంథము వైశ్యులందరికిని ముఖ్యముగా నుండవలసిన గ్రంథము. గావున వైశ్యులందరును యీగ్రంథమును తప్పకకొని వృద్ధిచేయుగలందులకు కోరుచున్నాము. వెల పోష్టుఖర్చులుగాక రు. 0-8-0 మాత్రమే.

రత్న మాత్రల నూనె.

ఇది తలకు రాచిన ఘుమఘుమలాడు సువాసనతో మనస్సునకు సంతోషమును కలుగజేయును. వెండ్రుకలు బాగా పెరుగును. ఇది అనేకమందిగొప్పవారిచేవాడబడుచున్నది. కండ్లకు మెదడుకు చలువజేయును.

వెల బుడ్డి 1కి రు. 1-0-0 మాత్రమే.

జగన్మోహిని హెరాయల్. రు. 0-12-0



గయోపాఖ్యానము



అను నీ గ్రంథము

విశాఖపట్టణజిల్లా, అనకాపల్లివాసుండగు

బీ. బాలాజీదాసునిచే

హరిదాసుల కుపచరించునటుల వ్రాయబడినది.

ప్రకటనకర్త.

బీ. అమ్మన్న

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు
బీ. కే. స్వామిచే
ముద్రింపబడినది.

తొమ్మిదవ కూర్పు: 500 ప్రతులు.

Revised

1920

Registered Copy-right.

Price 0-8-0. వెల. రూ **0-8-0.**

ప్రకటన.

ఈదిగువ నుదహరించిన గ్రంథములు విశాఖపట్నంజిల్లా అనకాపల్లి టి. బాలాజీదాసు అందు కొం అని ప్రాకిక వచ్చును.

1	కుశలవ విజయం	రు. 0-8-0
2	గయోపాఖ్యానము	0-8-0
3	ప్రియంవదాచరిత్రము	0-6-0
4	జయప్రద లేక పురూరవ	0 8-0
5	త్రిశంకువిజయము లేక హరిశ్చంద్ర	0-8-0
6	నలచరిత్ర	0-8-0
7	సీతాకళ్యాణము	0-8-0
8	రుక్మాంగద లేక యేకాదశీ మహాత్మ్యము	0-8-0
9	ద్రౌపదీమానసంరక్షణము	0-6-0
10	దయాకరవిజయము	0-8-0
11	సూరదాసుచరిత్రము	0-6-0
12	పురందరదాసుచరిత్రము	0-6-0
13	కర్ణానందదాయిని పద్యములు	0-6-0
14	హరికథేతిహాసమంజరి. మొదటిభాగం (పద్యములు)	0-6-0
15	డిటో 2 భాగం (కీర్తనలు)	0-6-0
16	కుచేలోపాఖ్యానము	0-6-0
17	రామదాసుచరిత్ర. చల్లా రామలింగయ్యగారి విరచితము	0-6-0
18	యామునాచార్యచరిత్ర. సాంఖ్యాన అబ్బాయిగారి విరచితము	0-6-0
19	భామినీ విలాసము (పద్యములు) బులుసు పాపయ్యశాస్త్రి	
20	వసంతయామినీస్వప్నము (నాటకము) డిటో	0-12-0

ఇందు వచ్చువారలు.

1 గయుడు—మణిభద్రుని కొడుకు
2 పుష్పదంతుడు—గయునిమంత్రి
3 ధర్మభీమార్జున నకులసహదేవులు } పాండునందనులు
4 దుర్యోధనుడు—కౌరవులకు రాజు
5 శకుని—దుర్యోధనుని మేనమామ
6 నారదుడు
7 బలరామకృష్ణులు—దేవకీసుతులు
8 సాత్యకి—కృష్ణునితమ్ముడు
9 అక్రూరుడు—ఒకయాదవుడు
10 అభిమన్యుడు—అర్జునునికొడుకు
11 శంకరుడు—పార్వతిభర్త
12 చిత్రరేఖ—గయునిభార్య
13 సుభద్ర—అర్జునునిభార్య కృష్ణునిచెల్లెలు
14 రుక్మిణి—కృష్ణునిభార్య



శ్రీరస్తు.

గయోపాఖ్యానము.

చ. ఎవఁడు స్వయంభువుండు స్థిరుఁడెవ్వఁడు సృష్టికిమూలమైనవాఁ
డెవఁడు సమస్తభూతముల నేలుచు నంతట నిండియున్న వాఁ
డెవఁడు నిరామయుండు పరుఁడెవ్వఁడు సత్త్వగుణస్వరూపుఁడై
యెవఁడు వెలుంగు నట్టిజగదేకప్రభు న్భజియింతు నెమ్మదిన్॥

— గురు ప్రార్థన —

క. తెగ నాంధ్రభాషఁ గలిపిన । నగవాపాఖ్యానకుల సుధావార్ధివిధుం
డగు వెంకటస్వామి మదీయగురుని మదిలోఁదలంతు ననవరతంబున్.

— కవివంశావళి —

సీ. ఫలసస్యవృద్ధిసద్వ్యాపారములచేత, మునునన్కపల్లిగ్రామునిలయుండ
గురుభరద్వాజస గోత్రప్రపావన, ప్రభుఁడులక్ష్మణదాస పౌత్రకుండ
రహిమీర కేశవరామాఖ్యునకుఁగన్న, మాంబకు నేద్వితీయాత్మజుండ
విశ్రుతగానప్రవీణుఁడౌ బాలాప్ర,సాగుగారికి నే సహోదరుండ

గీ॥ శైలజాహృదయాబ్జ భాస్కరకటాక్ష
వీక్షణప్రాప్తగాన కవిత్వయుతుఁడ
శ్రీరమేశకథాబోధనా రతుండ
నరయ బాలాజిదాస నామాంకితుండ॥

ఓసోదరులారా !

సమస్తజీవులలో నరజన్మ ముత్తమమని యెల్లవారికిం దెల్లమె కదా. అందు ధర్మవర్తనులు దీనసంరక్షకులు సుజనవిధేయులు దైవపదానురక్తులిహపరసౌఖ్యములంది యశోధనులై ప్రకాశింతురను విషయము జగద్విదితము గాన ధర్మమార్గానురక్తులై ప్రాణత్యాగమునకైన సమ్మతించి గయుని రక్షించిన పాండవేయుల ప్రభావము నీ గ్రంథమువలన తెలిసికొని వ్యవహరింతురని నమ్ముచున్నాడను.

వ. నెచ్చెలులారా ! మణిపురాభివర్ణన మించుక వినుండు.

సీ. వ్రతమహాత్వము పతివ్రతమహాత్వమ్ములా, యూరుతత్ప్రాంత నేయూరనైన । వనసౌఖ్యమన్న జీవనసౌఖ్యమున్న నా, యూరుతత్ప్రాంత నేయూరనైన । పతులపాత్రత యా దంపతులపాత్రతయు నా, యూరుతత్ప్రాంత నేయూరనైన । వర్ణాతిశయము సువర్ణాతిశయములా, యూరుతత్ప్రాంత నేయూరనైన ।

గీ. చెప్పనగు నేని మున్నుగా జెప్పరాదు
కనులగన నెంతకును దృప్తిగలుగబోదు
మహితవిభవమ్ము ఘనసౌధమంజులమ్ము
మణిగణాపణముల కిమ్ము మణిపురమ్ము॥

వ. సకలసౌఖ్యదాయకమగు మణిపురమ్మును గంధర్వసార్వభౌముండగు మణిభద్రుని తనయుండగు గయుడు చిత్రరేఖాన్వితుండై పాలింపుచుండె నీతండెట్టివాడన,

సీ. న్యాయబుద్ధిని ధర్మనందనుపు ఛాయాదేవి, చంటివా డీతనివంటివాడు
ఆర్యులయెడల నైదారింటగల వేల్పు, కుంటివా డీతనివంటివాడు
గురుదానశీలుడౌ కుంతికానుపున దొ,ల్లింటివా డీతనివంటివాడు
చక్కదనాన బెంపెక్కిన చక్కెర,వింటివా డీతనివంటివాడు

గీ. విపులతేజోజితాబ్జినీప్రియుఁడు గయుఁడు
సజ్జనస్తుత్య సుగుణసంచయుఁడు గయుఁడు
ఘనసుధారస మధురవాక్యయుఁడు గయుఁడు
శౌరిపదలగ్న హృత్పుష్కలాశయుఁడు గయుఁడు॥

వ. ఇతని భార్య చిత్రరేఖ వర్తనం బెట్టిది యన.

కీరవాణి—రూపకము.

దానిగుణము చక్కదనము । తరమా యెన్న నేరికైన॥ ప॥ దాని॥
దానితలపు దానిచేఁతలు । దానిఁ బోల దగునె నారి॥ అను॥ దాని॥
అన్నుమిన్న యవయవమ్ము । లందమునకు దగినట్టుల
నున్నది నగవెంత సొగసో । యుగ్రపుఁ గురు లంతవంపు
కన్నుల సొలపు కానియాలి । చెక్కుటద్దముల కాంతి
యున్నది పేరెఁగో ననుటకు । యూహింపఁగ నలవియౌనె॥ చర॥ దాని॥
జంటితేఁటి యాటకల్కులు । నాటదగిన నడకలెల్లలు
తుంటవిల్తుచే కటారి । వంటిది మోహమునకు నిటారి
అంటియు నంటక దానుర । లప్పుల నుయ్యాల తేలుఁగున
గయుని సంసారంబున । గనుపును గాలాంజలికృప॥ దాని॥

వ. ఇట్టి భార్యం గూడి యనుకూలంబున దినములు గడపుచు.

గయ—సుమంత్రీ! పుష్పదంతా! సత్యలోకంబునకు జని పద్మాసనుని దర్శింపవేడుక జనియించినది గాన నే వచ్చునంతవరకు రాజ్యమును జక్కఁగఁ జూడుఁడు.

పుష్ప—దేవా! మహాప్రసాదము (అంత నారదుఁడు ద్వారకకుఁ జనియె)

వాసు—నారదమౌనీంద్రా! భవద్దర్శనంబునఁ బావనుఁడనైతి. వింతలున్న సెలవొసంగుఁడు.

నార—వాసుదేవా! తనకన్న వేదాంతులుండరను దురతిశయము గయునకున్నచేత గానివారిలో మొదటివారు పాండవులుగాని

మీసహాయమున ప్రకాశింపుచున్నారని మీరభిమానము గార
వులకు గల దదియెంతవరకు? జమా జగన్నాథుండనగు నీవ
మెఱుగుదువు నాకీ సందియము నివారణ మెట్లగునో యని
చింతింపుచుంటి.

వాసు—(నవ్వుచు) మునీంద్రా! నాకును వింతగానున్నది. గాని మీకుం
గల సందియము నివారణకాగలసమయ మాలోచించెద.

నార—వాసుదేవా! మంచిది నేజనియెద (ప్రస్థానించె నంత)

సీ॥ ఇలగలబంగుపేద లెవనిదివ్యగణంబు, జారచోరు లెవని దూరుచుంద్రు
నెలకొక్క మారెవ్వనిని గనుగొనుచుందురు, ఎవ్వనింగని మెచ్చ రెంతవారు
ఎవ్వాని లోసారె నెల్ల వెల్గొందు గ్రహములు, కవిజాతి యెవ్వని గనుచు జేంద్రు
కిల్బిషంబులు స్త్రీముఖమునను కెవని బోల్చుచుందురు, గనుజు లెవ్వాని చం
దమామయందురు।

గీ॥ తురక లెవ్వనిగని పీర్ల దెరచియుంద్రు
తమ్ము లెవ్వనిగనుగొని తలలువంచు
వివిధగనుగొని నెలరాలు భువి స్రవించు
నట్టి చంద్రునిపై నూరుపుగట్టు నెకో॥

వాసు—తమ్ముడా! సాత్యకీ! యాముననదీజలస్నానమాచరింప వేడుక
జనియించినది గాని సూర్యుం డుదయాద్రికి రాకమున్నె మన
వారి నందరిని ప్రయాణము సేయుము.

సాత్య—అన్నయ్యా! చిత్తమట్లుగావింతు (బలరామాదులతో శ్రీకృ
ష్ణుండు యమునానదిని సమీపించి.)

వాసు—(కేలంజూపుచు) విదర్భరాజతనయా! రుక్మిణీ!

చ. తెఱచుగ బిల్లవాయువుల తాకుడుచేత జలింపుచున్న భా
సురలహరీచయంబుపయి సొంపుగనీదెడి రాజహంసలం

దరికిసి బిల్చువరూపు నిరులెట్టి శారులుగట్టియూగు సు
దరధరణీజసంతతి సనాతనమై నను గృహమున్ వ్యాలం
దరకు సుఖాసంగు యమునానది జూచుటిదే విలాసిని॥

రుక్మి—ప్రాణేశా! యీనదీసందర్శనంబున నే ధన్యురాలనైతి. (అంత)

సీ॥ తొలిదెస నాతి బాధులుగ్ర నించి చే, బట్టెను కుంకుమబరిణె యనగ
ఉదయాచలము నస్రజనీనాసూపించి, కేలబూనిన కెంపు తాళమనగ
దేవనాథుడు పార్శ్వశోభలనెరిగి, బూజించు దాపసి పూవననగ
దివ్యాంగ గృహాంగణ ప్రాగిశకి నసు, దృగ్జేయునారంగి ఫలమనగ
గీ॥ ధరణి ప్రాణుల బుట్టించి తనియుచూలి
భువనముల బ్రీతి నేలుచున్న వనమూలి
జీవకోటికి లయము జేసిన త్రిశూలి
యనగ దూర్పున నుదయించె నంశుమాలి॥

వ॥ అంత శ్రీకృష్ణబలరామాదులు జలస్నానమొనరించి సూ
ర్యాభిముఖులై దోసిట జలంబునిడుకొని

సీ॥ నలరూపమునదోచి యిలకిట బులుసి, యోమధులను బెంతు వారి నేను
అల తిమిగ్రహ విష్ణులప్పుల్లులనునొంచి, యందరి చెదవయ్య యో
దినేశ। తమ్ములదయ జూచి తగజక నలగాచి, మోదంబు జరింతు
వో దినేశ। అప్పలన్ని యుగయుగ యద్భాగ్యతిని జేసి, యొగి వానగురిపిం
తువో దినేశ।

గీ॥ మూడుమూర్తులలదాల్చిన ప్రోడవీవు
తలపగా సర్వలోక బాంధవుడవీవు
కాలనిర్ణయమున్ దెల్పు ఘనుడవీవు
భక్తినినుగొల్చునరుల కాపదలు రావు॥

(అంత గగనంబునుండి గయుని నిష్ఠీవనము వాసుదేవుని దోసిటబడు)

వాసు—అన్నయ్యా! నాదోసిట నిపతించ గగనంబునుండి నిష్ఠీవనము విడిచినందున వ్రతభంగమైనది.

బల—(క్రోధముతో) తమ్ముడా! ఆదురాత్ముడెవ్వడై యుండును.

వాసు—(పైకిజూచి) అన్నయ్యా! గంధర్వసార్వభౌముండగు గయుడు. (తనలో) గయుడు తెలియక చేసెగాని నపరాధిగాడు. అయిన నీమూలంబున నన్నని సందేహము నివారణచేయవలయు (వనికపట నగవు నచే)

వాసు—అన్నయ్యా! నావ్రతభంగ మొనర్చిన

గీ॥ తులువ గయునకు నెవ్వరుం దోడుపడిన
చక్రమున వానిబొలియింతు; జంపకున్న
నన్నుగన్న తల్లిని బట్టి నరికినట్లు
రేబవల్ సూకరంబై చరించినట్టు॥

బల—తమ్ముడా! శ్రీకృష్ణ! కరుణాళుడవైన నిటాలాక్షుని పిడిచినను మదీయ ముసలంబున వానితల వేయితునకలగునట్లు జేసెద.

వాసు—అన్నయ్యా, బలభద్ర! తమ్ముడా! సాత్యకి!

చ॥ జలజహితాబ్జజారి సుమసాయక షణ్ముఖపద్మసంభవా
నల నగనందనాధిప వినాయకవజ్రి కుబేర గంధవా
హులు సదయాత్ములైయల గయున్ రణభూమిని గావవచ్చిన
న్నలు గయు మత్సుదర్శనమున న్బరిమార్పకయున్న జక్రినే॥

సాత్య—(మానంబున) సర్వజ్ఞుండగు మాయన్న నిరపరాధిపై నల్గె. గారణంబేమియో తెలియరాదీతని మాయ లెవ్వరెరుంగుదురు? (అని యిండ్లకు జనిరి).

పుష్ప—గయమహారాజా, సత్యలోకంబునకు బోవుతిరికదా?

పద్మాసనుండేమనియె?

గయు— ధన్యాసి—ఆదితాళము.

1 ఎంతో ధన్యుడనైతి పుష్కరాక్షా! వినుతశ్రీమంత సుస్వాంతా॥ నే॥
2 అతను, లేనిమోదంబున కమలాసనునకు నాదు వినతి॥ నే॥
3 నిగమవేదలరక్షింపగ ధనముల్ । జనులను మంగళములకు తగు వనముల్
దురితాత్ములశిక్షింపగ బలముల్ । వనజాక్ష సుతుండా నీకగునే ॥ నే॥

పుష్ప—దేవా! మీరానతిచ్చినది విని నిజముగ సంతసించితిని.

గయు—సుందరీ చిత్రరేఖ! పుష్పములు జారవిడిచి సన్నగిలకేయుచు నీవు మిమ్మో
గమ్మువిడుచుటకు కారణమేమి?

చిత్ర—ప్రాణేశ్వరా!

ఝంఝూటి—ఆదితాళము.

1 ఏమికారణమో కాని । యెఱుగ నాకు ప్రాణనాథ ॥ యే॥
2 కోమలదేహా! నా కడకన్ను కొట్టుకుచున్నది ॥ యే॥
3 సుందరాంగ బ్రహ్మపదార! వినమునకు వచ్చి వరము
లందివచ్చినందుకు నే । న్నెందు నుంటి ప్రాణనాథ ॥ యే॥
4 ముందేమి జరుగనున్నదో । డెందము తల్లడిల్లుచున్న దే
మందు బాలాజీదయా మున । యిందెటున్నదో ప్రాణనాథా ॥ యే॥

గయు—సుందరీ! ఇంతమాత్రమునకే చింతిపవలెనా?

నారద—గయుడా! నీవు గణింపరాని వేదాంతివగుట మరణభయము లేదుగాని సత్యలోకమునుండి వచ్చుచున్నంత యమునానదీ తటంబున సూర్యునకర్ఘ్యమిచ్చుచున్న వాసుదేవుని యంజలి పుటంబున నీనిష్ఠీవనముబడ నతండల్గి చక్రమ్మున నిన్వధియింతునని ప్రతినగావించెను.

గయు—(నేలంబడి) హా దైవమా! యెట్టివార్తవింటిని. మహేంద్రా వాసుదేవుండు తెలియక తమ్మునికి చితిసని తానెఱుంగడా? మహాత్మా! ఈవిపత్తు తొలగుమార్గమునాలోచించి యానతిండు.

నార—గయుడా! వాసుదేవున కాప్తమిత్రుం డర్జునుండు. వాని నాశ్రయించిన నీకనుకూలమగునని తలంతును. పిమ్మట స్వప్రాప్త మెట్లున్నదో యెవరెఱుంగుదురు? (అనిచనియెను)

చిత్ర—(నేలంబడి)

ముఖారి—త్రిపుట.

1 ఏమిసేయుదునింక - యెవ్వారు నావంక దిక్కే
2 శ్యామలాంగుడు నాపతిని - జంప బ్రతిన గావించెనట ॥యే॥
3 ఎన్నడయిన శాపకృత్యముల నెఱుగని తన భక్తునిపై
వెన్నుండింతపంతమూనెనట - విభుని గాదె చింతగాదె కటకటా ॥యే॥
దాసజాలాజీవరమండె - ధర్మవిరుద్ధముగ నడచిన
దోసమునకు వెఱతురె భగవద్దాసులైన నాకవాసులైన ॥యే॥

చిత్ర—నాథా! మీప్రాణముగాచి దీనికి యోచనజేతును.

గయు—సాధ్వీమణీ! ఏయోచనగానరాదు.

పీల్వా - ఆది.

1 చిత్ర—ప్రాణనాథ మనము దాగియుందము ॥ప్రా॥
వేణుగోపాలుడు మనవీధికి రాలేడు ॥ప్రా॥
2 గయు—కాంతామణి నీ కెంతటి వెఱ్ఱి
అంతరిక్షమతెనియ ఘుగుదమ్ముకాద ॥కాం॥
3 చిత్ర—మహాబలుడని మానవులు గంథ
వహునిబిల్తురు వానిపాలికేగి ॥ప్రా॥

4 గయు— అల్లగాలి వేల్పు । నల్లనివానికి
బిల్లడౌనతని । చెల్లెలి కుమారుడు ॥ కాం॥

5 చిత్ర— పాండుకుంతీ సర్వ । భక్తుడగు వాడు
కోవిదులందఱును । నాప్త వానిదరి ప్రా॥

6 గయు— చాసరో! వినవే । నన్నుజూడుము రా
మానాయకుని । మానుముగ మాటిదియే ॥ కాం॥

పుష్ప— కటకటా యెట్టియాపద సంభవించినది.

సీ. అరయుసమస్తవిద్యాధికుండగు యెన్న,నోటివాని కిందుసాటివాడు
ఆశ్రయించినవారి ననుకంపగను కొండ,పోటివాని కిందుసాటివాడు
నిరతంబువారిసిద్ధాని పాలించు వోడు,కూటివాని కిందుసాటివాడు
స్వపరిచారముచు సత్కృప నేలుబాదు,సాటివానికిందుసాటివాడు
గీ. కటకటా యట్టిసుగుణముల్ గల్లువాని
పైని శ్రీకృష్ణదేవుండు పంతమూని
అంతకుని చెంతకునుబంప నలవిగాని
ప్రతినజావించెనాయి దయారసమువాని.

గయు— కాఫి - రూపకము.

1 నందగోపబాలవ్రజ । నారీహృల్లోల
కందర్ప హితనుతపద । కాంచనమయ చేల ॥ నం ॥

2 నవపద్మదళాక్ష భువ । నత్రయపరిరక్ష
కువలయ కంటక హావ । కుంజరహర్యక్ష ॥ నం ॥

3 నిన్నెనమ్మినాను రజ । నిచరుడనుగాను
అన్నానన్నాచుభార । మంతయునిదేను ॥ నం ॥

4 వాసరమణివాస గజ । వరద చిద్విలాస
భాసమానబాలాజీ । దాశరథి నిరాస ॥ నం ॥

సీ. రమ్యభోగముల నింద్రపురమ్ము నుజయించు, నీ మణిపురమునం దేలు
సుకో! । నామాట మీరక నటియింపుచున్న నా, యింతికి నాధార
మెవ్వరో కో! । వినయప్రపత్తితో నను గొల్చు గంధర్వులకు విచా
రంబు లే నుగారో కో! । తరుచు నాతోడ నుద్యానవనంబునం, ది
రుగు నాహితుల గాచి యెంతురో కో! ।
గీ॥ ఉర్విపై నెరుగక తప్పి నుమినకుండ
నక్కటా యేల కోపించె నాముకుందు
డతని వారించు వారెవ్వ రవనియందు
దైవమా దీనే నెన్నితప్పకుందు ?
మంత్రీ పుష్పదంతా! నీబిడ్డలచాటున నాబిడ్డలనునుము.

పుష్ప—దేవా! అధైర్యమొందవలదు. వాసుదేవుండు భక్తవత్సలుండు
గాన మిమ్మాతడు క్షమింపకమానడు.

గయు—చిత్రరేఖా!

1 శ్లో॥ పావనవంశంబున జనించి నా । భార్యవై యలరినావు
సేవ లనేకములొనరించి నా । చే మెప్పొందితీవు
1 నాకు నీకు నింతకాలమునకు । ఋణమ్ము దీరె మైత్రిప్రియురాలా!
శోకింపకె నను మనమున దలచి । మగ దలపుము గుణశీలా॥

సీ॥ ననచిత్రసేనుని మహీపతిగా జేసి, యువరాజుగా దమ్ము నుపుమను
ము । మంత్రి చెప్పినమాట మస్తకంబున దాల్చి, యెనయుకతో రాజ్య
మేలుమనుము । పితృడిబిడ్డల వేలుగా జూడక, తన ప్రాణములు
గాగ దలపుమనుము । ప్రభువను పేరు సార్థకము గునట్లుగా, వ్యవహ
రించుటయె నావాంఛయనుము
గీ॥ నేటితో దీరునింక నా నీ ఋణమ్ము
ప్రాణసఖ యిది యంత్య సంభాషణమ్ము
సుదతి! కడసారి నీమోము జూడనిమ్ము
కలతబడనేల తెలుచు నర్థ దలచుకొమ్ము॥

చిత్ర—జీవితేశా! మీనీడదానగాన నేవచ్చెద. మీరులేని రాజ్య మేల? తనువేల?

గయు—సాధ్వీమణీ! పిల్లలు పసివాళ్ళు వారి మొగమైన జూడుము. శ్రీకృష్ణుండు భక్తవత్సలుండు దీనాతిభక్తుండు గాన నన్ను క్షమింపక మానడు, ధైర్యమును వహింపుము. (అని పార్థునాశ్రయింపజనునెడ మార్గమధ్యంబున).

దుర్యో—అయ్యా! మీరెవ్వరు మీశీఘ్రగమన మెందులకు?

గయు— ముఖారి—రూపకము.

1 ఏమని తెల్పుదు భూపా । సామజపురాధిప
2 కాని సుందరి రేగకముడ । నామము శ్రీభద్రప్రతినయుడనయ్యా గయుడను॥ఏమ॥
4 గగనపథమునందు నే । గమనింపుచుండు
నగధరుని దోసిట నిష్ఠీవ । నంబు పడ కుపితుండుగాను ॥నే॥
4 అలుకబూని చంపనెంచి । పట్టులవిడి రూపమున
చలబాలాక్షి పుత్రుండగు । అర్జును నాశ్రయింపవచ్చితి ॥నే॥

దుర్యో—పిచ్చివాడా! కృష్ణార్జునులిర్వు రేకగ్రీవముగ జరింపుచుండ, ఇదియెఱుంగక అభిమానుండగు పార్థుడు నిను గాపాడువాడా?

గయు—రాజరాజా! కరుణించి నాప్రాణరక్షణ మొనరించి యీ పుణ్యము గట్టుకొమ్ము.

దుర్యో—గయుడా! భయపడవలదు. కార్యసాధనమాలోచించెదము.

గయు—దుర్యోధనమహారాజా! చిత్తము.

నార—(ఏకాంతమున) సుయోధనా! పిచ్చిప్రయత్నమేల.

సీ॥ నారదుడోచినగతి బల్కినయెడ నిచట
కోపమున గంతులిడుచును కొంగనుంది

గోపబాలునితోఁ బోరుగోరుకొనుట
తగరు పొగరెక్కి కొండను దాకినట్లు॥
గీ॥ కవ్వడికి కృష్ణునకు బోరుకల్గెనేని
యగ్నుమిండిల్లు నిక సందియంబు లేదు
తక్క పాండుభూనాథు నాత్మజుల మీరు
రణములో గెల్వవచ్చును కౌరవేంద్ర.

వ. మఱియు ధర్మవర్తనములో మావంటివారు లేరను వారభిమాన మొకటి పాండవులకు బుట్టియున్నది గాన గయుని విడుతురో లేక ప్రాణత్యాగమునకు సమ్మతింతురో దీనిమూలమున దేటపడును.

సుయో—మానిచంద్రమా! మీరానతిచ్చినది సత్యము. మఱియు శకుని యభిప్రాయ మేమో?

సుయో—మాతులా! ఈమహాత్ముం డానతిచ్చిన సంగతి వింటివిగదా నీయుద్దేశ మేమి?

శకు—కౌరవనాథా! నారదమౌని సెలవిచ్చినది సత్యము.

సీ॥ పాండునందనులపై బద్మాక్షునకు బ్రేమ, గలదన్నమాట జగద్విదితము
శుభదాయకంబగు సూనృతవ్రతుడాయ, జాతశత్రుఁడు కీర్తి జగతినిండె
నిరతోపవాసియా కిరువలికొనుముఖు బలవంతుడనుటకు బకుఁడె సాక్షి
వరధనుర్విద్యలో బలసవ్యసాచికి, గలనేర్పు మనమెఱుంగనిదిగాదు
గీ॥ కనుక పాండవులందుఁ దాపునకు గయుని
బంపు డభయంబొసంగు నాఫల్గుణుండు
పిదప వారినరుల్ రణము సేయుదు రనంత
రమున యోచింపవచ్చు గౌరవము లేక॥

నార—(గయునివంక జూచి)

తో. ద్వైతవనంబుననున్న పాండునం । దనుల పాదములు పట్టి
నీతాత్పర్యము నుడువక కవ్వడి । నిశరణనుచు మొర బెట్టి

అభయంబిచ్చినపిమ్మట సంగతి । నంతయు దెల్పుము గయుఁడ
శుభమునీకుగల్గునునమ్ముమునా । సూక్తిసుగుణసముదయుఁడ॥

శకు—గంధర్వరాజా ! పార్థుండు నిన్నుగావలేఁడని సందియ మొందవలదు యేలయన.

1 శ్లో. ఖండనమున శంకరునిమెప్పించి । పాశుపతము గొన్నాఁడు
ఖాండవవనమునుగాల్చినాఁడు యా । క్షగణము నదల్చినాఁడు
2 అట్టి విజయుండు దేవకీదేవి । పట్టినిగెల్చుటవింత
నెట్టన గుడిమ్రింగువా । నికి లింగమనగ నెంత॥

గయు—ఈ సంగతి మొదట చెప్పిన నప్పుడేచనియుందు (అని ద్వైతవనంబున బ్రవేశించి పాండవమధ్యముం డగుదెంచు మార్గమధ్యంబున జటికిలంబడి కన్నీరువిడుచుచు)

ముఖారి - ఆది.

1 దైవమా నేనేమిసేతునో ॥దై॥
2 ఈవిపదబ్ధిని నెన్నాళులదరి । యుంతునో తెలియకున్నది కటకటా॥దై॥
3 సరసిజాక్ష ఖలులైన నిన్నెక్కటారి! స్మరియించుమాత్రంబున వా
రొగిచేసినట్టి నేరమ్ము । లెన్నియైనగాసివనుచు బుధులంద్రు ॥దై॥
4 నిరతము నినుబూజింపుచు నీశగ । జరియించితి నేదెలియక చేసిన
నరసులెల్ల క్షమియించుట నీ । కరుదా? బీ. గాలాజీవరద ॥దై॥

(ఈ యార్తధ్వని విని పార్థుం డగుదెంచి)

అర్జు—అయ్యా! ఇట్లువిలపింపగారణం బేమి.

గయు—అయ్యా! మీరువచ్చిన మార్గముబట్టుడు నాకొకవిపత్తు సంభవించినందున నిట్లు విలపించుచుంటి మఱియు నావంత మాన్పువారలీ ధరణినుండరని శోచదు.

అర్జు—(నవ్వుచు) ఈపిచ్చిశనము విడువుము మొగ్గరంబున ఫాలనేత్రుని నోడించిన పాండవమధ్యముని కంటబడిన యార్తజనులు రక్షణకాకుందురా?

గయు—ఇట్టిప్రగల్భములు పల్కినవారి ననేకులజూచితి.

అర్జు—మీరట్లు యోచింపవలదు నేనభయం బొసంగితి సంగతి దేటపర్చుము.

గయు—నాకు శరణమిచ్చినట్లు దగిన సన్మానమొనరించిన విన్నవింతు.

అర్జు—అభయమిచ్చిన పిదప నతఁడు క్షత్రియవంశసంభవు లన్యముగా వ్యవహరింతురా? నేనాడుమాట దప్పువాఁడఁగాను నేఁడు దప్పితినేని గురుద్రోహ మొనరించినట్లు.

గయు—మహాత్మా! నేను మణిపురంబేలు గయుఁడను సత్యలోకంబున కలువను దర్శించి యాకాశగమనం బొనరించుచు వచ్చుచున్నంత యమునానదీతటమున నర్ఘ్యమిచ్చు వాసుదేవునిదోసిట నానిష్ఠీవనము వడ నతండు నన్వధింతునని ప్రతిన గావించె.

అర్జు—ఆహా యెంతటి మోస మెంతమోసము. గయుఁడా మొదటనే సంగతి నేల వెల్లడింపకుంటివి. మా కనేకోపకారము లొనర్చిన వాసుదేవునికి నిర్నిమిత్తకలహము సంభవించినదిగదా?

గయు—మహాత్మా! మొదట విన్నవించిన నభయంబీయరని యట్లు గాంచి గూఢపరచితి. సత్తమక్షత్రియాన్వయ సంజాతులగు మీరలు వేఱుగా యోచింపతగదు.

అర్జు—(తలయూచి) మా మన్నగారేమనుకొందురో కదా? వారికి నీ సంగతి యేమని తెల్పుదును?

గయు—మహాత్మా! మీదే భారము.

అర్జు— పూర్వికల్యాణి - ఆది.

1 ఇంతమాత్రమునకై చింతింపగనేల గయుఁడా సుగుణచయుఁడ । యిం॥

2 వంతనొందవలదు నాకంఠమున । ప్రాణములున్నంతవరకు వెనుకకు॥ యిం॥

3 అనలాక్షుండువచ్చి మానుమనిన । ననని నాసోదరులుభయము మున నన్ను బాసిపోయినను । పోనీ సుభద్రమానుమని

మొనయుకతో నాకుదండమిడిన । నిజని, శాలాంకీ నేలిన
వనజాక్షుడు సమున్నోత్సాహంబున । వచ్చినరానీ, మత్తేమై
నగానీ ॥యు॥

(పిమ్మట గయునివెంటబెట్టుకొని పార్థుండు [illegible])

ధర్మ— అర్జుననాలోకించి.

చ. తలపగ కాలకేయులు ; [illegible] సురసూను వేళ [illegible]
ష్ఠుల నదలించువేళ స్మరసూదనుతో ననిసేయువేళలన్
గలకలనాడు తాపసిముఖ్యు బహుగ్రభిన్నిగుంకబోవు క
ల్వలచెలివానికిన్ సప్లగనుపట్టెను కారణమేమి తమ్ముడా.

అర్జు— శంకరాభరణం - త్రిపుట

1 [illegible] పిన్నయ్య ॥యే॥
2 [illegible] పా! సూనృతాలాప ॥యే॥
3 భయాతురుడై వచ్చె గయుడు [illegible]! కావుమని శరణనే ।
దయారసము జూపి తెలియక యు! భయమిచ్చితిని [illegible]
త । నయుండలుక వహించి యీగయు । [illegible] యమపురికి నంప
బూనినజేసెను ॥యే॥
4 ఆడిన రీతిజేయక విడ । [illegible] నపయశముచే
[illegible] శాలాంకీ నేలిన । వాడు మనకు జాలమేలు జేసె
[illegible] డ [illegible] పో । [illegible] కృతఘ్నులమనుచు నె
దోడ జనము । లెల్ల మనల ననుకొనరె ॥యే॥

ధర్మ— ఆనందభైరవి - త్రిపుట

1 ఎంతటిమోసమయ్యెనుర । కేమి యోచన [illegible] ॥యె॥
2 సుంత యునజెప్పకుండ శరణు । జొచ్చెనా ? గయు ॥యె॥
3 సంగతి నరయకుండ నెట్లు । శరణమిచ్చితివి తన్ను
భ్రమింగునది తాభ్రమింగునది । రెంటినరయకుండగ వ్యవహా
రింతురా? లోకులు కటకటా ॥యె॥

4 కురునాయకుండు మాకెన్ని యొ | గ్గులు దలంచినగాని |
హరిసత్కరుణ నగా | యాకాగలదా నేచాలును
మరిలోపము లేదనుకొంటి | ఘనమహామక్షమున నేనుంటి |
కరిపాలిత బాలాజీ | ప్రాపుమాకు నేటికిని సరిహా ||యెం||

అర్జు—అన్నయ్యా! తెలియక శరణమిచ్చితిని. క్షమింపుము. మఱియు రాజన్యుల కాతని జనగకుణము కర్తవ్యమునకు దా?

సహ—సోదరులారా! మించిన దానికి చింతింప నేల? మన భీమన్న నచ్చిన పిమ్మట కార్యసాధన మాలోచింతము.

(అంత భీముడు రుద్రుడై యీసున గదవిసి గొంతు చించుకొంచు)

భీము—అన్నయ్యా మీరెరుగని ధర్మము లేవి? మనకు బ్రాణమిత్రుండగు వాసుదేవుని వంచించుట పాపము.

ధర్మ—తమ్ముడా భీమన్నా! వేరొక విచారము గాదు.

1 తో. మనచేతనెందఱు మ్రగ్గిరి ఖాండవ | వనమును మంటగల్పించె
మనకు సంపదలు చిత్రతరముగ | మయుడు సభ నిర్మించె
1 మనచేతనెగడ యల రాజసూయ | మహాధ్వరము జేయించె
మన యాలికి బట్టలనిడి సభలో | మానము సంరక్షించె.

వ. కనుక నట్టి పరమాప్తుండగు మాధవునిం గయ్యమునకు నమ్మతించుటెట్లు? గయునిచ్చిన లోకనింద, పరలోకహాని కలుగక మానవు. ఈయకున్న విశ్వాసఘాతుకుల మయ్యెదము. ముందు నుయ్యి వెనుక గొయ్యి యనునట్లున్నది.

భీము—అన్నయ్యా! పార్థుండు తెలియక జేసెనని తా నెఱుంగడా? మాధవుండు క్షమింపక కయ్యమునకువచ్చిన దండింపఁ దార్క్ష్యుండగును. మనము ధర్మంబు విడువఁగూడదు. మఱియు,

1 తో॥ బలకృష్ణుల సాయమున బాండవులు | భాసిల్లుచుండిరిగాని
బలహీనుల రణభీరులంచు చెనటు | లనుకొనగలరిలపైని
2 ఈయెడ రంగస్థలమున గృష్ణున | కెదురునిల్చిసమరంబు
జేయబూనకుంటిమేని జగతి | న్యాయమా యపయశంబు.

వ॥ కావున యుద్ధమే కర్తవ్యము. అన్నయ్యా మీయుద్దేశ మేమి?

ధర్మ—తమ్ముడ భీమన్నా! నీవు చెప్పినది నిజమే. మరియు

గీ॥ వారికి గనుసయ్యె పాండవులంతవారు
నయవిరుద్ధంబుగా నాకు నడచిరంచు
మనల నవమానముగ జెప్పి మనుజు లిక
మము నటించుచుంద్రు కావున మనము ధర్మ
మూనుటయె న్యాయ మేది యొప్పైనగాని॥

భీము—అర్జునా! నీయభిప్రాయ మేమి?

అర్జు—అన్నలారా మీరెరుంగని ధర్మములుగలవా? శాంతి వహించి
నాసరి. లేదా పలుమాటలేల

ధర్మ—నకుల సహదేవులారా మీయుద్దేశము లేవి?

నకు, సహ—అగ్రజులారా!

గీ. దేవతలు తర్చు బుధుల క్రోధ మొరసినను
మహిని సాధుకోకలను నిషాధిపుంసు
మనల నరయంగ నెంచి యీమారు దట్లు
దల వహించినయట్లుల దలచినాము॥

వ॥ కావున యుద్ధమే కర్తవ్యము గయుని నిలుపవలెను.

ధర్మ—తమ్ములారా! నాయుద్దేశమునకు సరిపోయినట్లు పల్కితిరి.

నార—నందనందనా! అర్జునుండు గయున కభయమిచ్చెను.

వాసు—మునీంద్రా! నాప్రాణమిత్రుండగు విజయుండు నాప్రతినవిని
యభయమిచ్చెనా? చిత్రముగనున్నది. అయినను గయునివిడువ
దలచి వర్తమానము నంపెదను. పిమ్మట సంగరమందో దానినిబట్టి
వ్యవహరింతును (అని యిందుముఖులమున నారద ధార్తరా
ష్ట్రుల సందియములు నివారణ జేయదలంచి)

వాసు—అక్రూరా! ద్వైతవనంబునంగల పాండవులకు

బేహాగ్ - ఆది

1 అనుమానము మానసానుమానము ||మాను||

2 చనుదెంచి నాయొద్ద । జగడము పాండవుల ||మాను||

3 అనుగుబంధుగులని । మనమున నెంచితి నా
ఘనప్రతిజ్ఞ విని గయుని రక్షింతునని
ధనంజయుడు దయయునుమిచ్చినట్లు । విరాయనింటివి తనకునిట్టివట్లు
చనదని నరునకు బుద్ధిమప్పు । శమనతనయునకు నచ్చజెప్పి
తనసంగతి మనవారిసంగతి । నసుపెట్టకయె గారావనగర్వా
బునదృష్ట్యట శలభానలసామ్య । మ్మాయెనే జరుగు పాలితబాలాజి
యొ వైరము ||మాను||

అక్రూ—దేవకీగర్భశుక్తి ముక్తాఫలా ! చిత్తము (అని సుభద్రాసహి
తుండై చని ద్వైతవనంబున నొక పర్ణశాలలో సుభద్ర
నుంచి పాండవులవాలికిం బోయి)

ధర్మ— అక్రూరా! నిన్నుజూచినంత మావారినందరజూచినట్టులయ్యెను

పీలూ - ఆది.

1 సేమముగ నున్నాడ ? శ్రీఘముగ జెప్పుమ ||సేమ||

2 కోమలదేహుడు । వేణుగోపాలుడగు మాబావ ||సేమ||

3 తాలపాదపాంకుడు మా । దన్నుడు మాసౌభద్రుడు
బాలాజిదయవల్ల సత్యా । భామాదిరాణివాసమెల్ల ||సేమ||

అక్రూ—అందరు క్షేమముగా నే యున్నారు.

ధర్మ—అక్రూరా! ఇట్లువచ్చినకారణమేమి ?

అక్రూ— కల్యాణి - ఆది

1 మీతోడ దెల్పుమనె నానందనందనుడు ||మీ||

2 మీతమ్ముడాకపి । కేతను ముందలింపుమని ||మీ||

3 నెయ్యంపుబందుగు । లయ్యుండి
కయ్యముకోరకె । కాలుదువ్వగూడదనుచు ||మీ||

4 అతనుచేసినట్టి మేలు మరువక । బతితుండగు గయుని విడిచిపెట్టు
టలుచితంబు గాదన్న నయ్యుధిష్ఠిరుండు కదలుమారంచు భాగాజీ॥

వ. ఇట్టిమహాసమయమున మీ మన్నన బాధించుటయె చాలు. నను దీయక గయుని విడిచెదరు. సమ్మతించసియుండెల మీ మీయభిప్రాయములను త్రికరణశుద్ధిగా వెల్లడింపుడు. పెక్కుమాటలు వలదు.

ధర్మ.- చెప్పుటకేమున్నది? నాను దేవ ... నాపలుకులుగా విన్నవింపుము.

సీ. అతని నాకన్న చిన్నోడుచే సన్మానితుఁడు, కాండవము బ్రతిమాలుకొంటి
నసుము । తనసఖ్యమున పాండుజనపాలసుతులు పృథ్విని యశోధ
నుల గావించెననుము । అభయమిచ్చిన గయు నప్పించినాడు, వసు
ధలో నపకీర్తి వచ్చునుసుము । బంధులనపకీర్తిపాలు గావించుటలు
తనవంటివారికి దగదనుము ।
గీ. నందసూనుని కన్న నిర్వాణమనుము
పెద్దవానిమాటలు గౌరవింపుమనుము
కర్వశీయొనర్చు తప్పిదోక్కటియె యనుము
పార్థుడు తమిచి గయుని గాపాడుననుము.

భీము — అగ్రజా! నాపలుకులుగా విన్నవింపుము.

సీ. చక్రానలజ్వాల సైపక కృష్ణార్యాసు, దక్షిణ పమానినట్టి నన్ను నరుండు।
ఖలుజరాసంధునాందపాలు సేయక, మున్న నాయొద్ద దానన్ను నరుండు।
రాజసూయమహాధ్వరము సేయబూనికొన్నపుడు మాయన్న నన్న మాట
పురుషోత్తమానాకు బుత్రభిక్షము బెట్టు, మను వేడగు ... నన్న మాట
గీ. రీతి మరువక నడచుట నీతియనుము
తానెఱుంగని ధర్మములేదనుము
గయుని విడచిన నపకీర్తి గలుగుననుము
కరుణచే గయు పార్థులగాంపుమనుము.

అర్జు — నా పలుకులుగా విన్నవింపుము.

ఝంఝూటి—రూపకము.

1 బావగారిపాదములకు । వందనమనుము
కేవలదేవుఁడని యెఱిఁ । గినదేయనుము ॥బావ॥
2 మాకు జేసినట్టిమేలు । మఱువలేదనుము
రాకాలమున బుట్టినవా । రము మేమనుము ॥బావ॥
3 ధర్మవిరుద్ధంపుమాట । దలపెట్టననుము
నిర్మలహృదయుండగు గయు ! విడువమనుము ॥బా॥
4 రోసము మాని । దూరమాలోచింపుమనుము
దాసబాలాజివరదుని । గయ యుంపుమనుము ॥బా॥

నకు— నవరోజు—ఆది.

1 తగదు తగదనుము । తనవాటివారికి
2 సుగుణుఁడౌగయునిపై । పగబూనియుండుట
3 గగనపథమునందు । గమనింపు చారియును
దిగువను జూడకుం । డగ దమ్మునమియగ
ఖగగమనుఁడు సర్వజ్ఞుఁడయ్యు నా । గయుఁడు నిరపరాధియనక
లోకులు నగుదురన్న శంకయైన లేదె । పగవహించు ।
ఘోరప్రతిన జేయుట ॥ ॥తగ॥
తనభక్తుఁడు గయుఁడు ఫల్గునుఁడు తనబంధుఁడు
వనజాక్షునకు నెర । వారలెవ్వరిందులో
తాఁబ్రతిజ్ఞ జేసినట్లు దెలియక । ధనంజయుం డభయమిచ్చె
గయునకు బసిబూని స్వల్ప కార్యంబునకై । పదమాపై
నూనుట బాలాజీకి ॥దగ॥

సహ—గీ. సోదరులయభిప్రాయమే నాదియనుము
విశ్రమయు డాతడనుమాట విశదమనుము

జగతి మేమెత్తినది నరజన్మమనుము
యేదియెటులైన దనదే ప్రసాదమనుము.

వ. మఱియు నీపేరు పార్థునకు మరుసటులు నచ్చెప్పుభారమునీది

అక్రూ—నగిసిన మీగానతిచ్చిన రెట్టింగున విన్నవింతు. (పార్థునివంకఁ జూచి) అర్జునా! సుభద్రాదేవి నీకై నిరీక్షింపుచున్నది.

అర్జు—అటులనా! వచ్చెద (అని వచ్చి సుభద్రనవలోకించి)

సీ. ఘనమలకేంజామాగప్పినగతి నొప్పి, నూత్నిగమ్మిన కచపాళితోడ
పసిడిబొమ్మను మసిపట్టినభాతి మూసినబట్ట మున్న తనువుతోడ
జడమునను వెల్వడిన తామరచందమున ముద్దుచెక్కి న్నె మొగముతోడ
తమ్మిరేకుల విరాధ కన్నుదల్వాలిన, గటిను న్నమరమోసులకను లతోడ

గీ. నున్న నినుజూడనయ్యో నాకన్ను లెంత
దోసమొనరించెనో పాండుకడబుట్టి
పాండుభూజాని కోడలవై మదీయ
భార్యవై యిట్టులుండఁగవలసివచ్చె.

సుభ—జీవితేశా! దైవవైపరీత్యమునకు మనమేమి చేయఁగలము. నా నిమిత్తమై చింతింపవలదు. మఱియు నక్రూరుని ముఖంబున మాయన్నగారంపిన సందేశము వినియుంటిరిగద?

అర్జు—ఆ, వినియుంటిని. నీవువచ్చినదెందులకు?

సుభ— కాఫి—ఆది.

1 నామనవి నేకుచిత్తగింపుము గుణధామ దీని దూరమాలోచింపుము ఘన శ్యామునితో వైయ్యముగావింపుము కీనుకఁ జంపి మన కులముద్ధరింపుము ప్రియ ॥నా॥

2 దయ నన్నగావించినమేలు మది దలచినను చుటదిప్పలు వాందగయు నిచ్చిన కిందలపాలు కా గలరని మెంచిరిగాబోలు ప్రియ ॥నా॥

3 మేరలేని ప్రేమతో నాసోదరుండు! మీయెడమ లణగింపలేద

యుపకారము జేసిన నానిమీఁద గత్తి । గట్టిన నపయశము రాద ప్రియా ॥నా॥

4 రంగడైన నందరికి హితముగ నను । వంగ గలదె ప్రస్తుతము మన సంగతి యోచించుట లుచితము । కడు చనవుట దెల్పితి నా మతము ప్రియా ॥నా॥

5 ఆలకింపుము నా మాటల నెట్టక । మన గాలాంజీకి బోనుదల పెట్టక గుణాలల విడుగముని వేషట్టక నే । జెప్పలేదిప్పుడు మీపయి గిట్టక ప్రియా ॥నా॥

అర్జు — కల్యాణి — ఆది.

1 ఇంత తెలివి నేట్లు నీకు గలదని యోచించ నైతి సుభద్రా! ॥ఇం॥

2 కాంతలకు సృష్టినింటిపై । నిల్పేము నేనెఱుంగనిదియా ॥ఇం॥

3 పరసౌఖ్యము యోచింపక ప్రస్తుత । ఫలముగోరితివి గాని
యుగయుగాంతమింక మగని క్షేమ । బభ్రువాహనుని ద్రుంచినవాని
వెఱచి పగవానికి నిచ్చెన గాలుని । వీటికిజన రే? మానిని
నరపతులకుబుద్ధి సెప్పువారలు । నాతులా? చెప్పిన వినీతులా? ॥ఇం॥

4 నయపద్ధతివిడనాడ నా డప్పుడు । నడిపెదనని మాటకు భూవ
లయమున నపయశము రాకపోవు గా । లాంజీ వరమునకు మాపై
దయ లేక మొట్టిపెట్టు । దలపహించె నీకు గల
దయకు సంతసించితి నేడి మెట్లు మనకీజతయగు నివిను వా ॥ఇం॥

(ఇట్లని వేమియు ననలేక స్వస్థానమునకు జేరె)

వాసు — అక్రూరా! పాండవులు సుఖులైయున్నారా?

బల — క్షేమసమాచారముల కేమి.

1 శ్లో॥ ఉన్నారా? గయుడు ద్వైతవనమం । దొప్పుగ బాష్పుని చెంత
గన్నారా? విన్నాదరమున నలకొంతేయులు గుణవంత

2 వినయముతో జెప్పిన నీమాటలు । వినులొగ్గి విన్నారా?
కనికరము మాని మాపగతుండగు । గయుని విడుతు మన్నారా?

అక్రూ—సీ॥ గయునిచ్చి యుపకీర్తిఁ గనలేము గొలితప్పు, తెమియింపుమని
యె నాశమునఁ జూడు। అభయమిచ్చుట మహాశుభమని భావనే,
ద్రవవిద్య సేయు నా యమునిఁ జూడు। ధర్మంబువిడిచి యుద్యోగం
బునకుఁగిళం, కమా నెట్టన నెత్తినంగ ధర్మజూడు స్వల్పకార్యమున
నైకె పగబూనియుండుట, తనకుగూడదని వచ్చె నరులుందు

గీ॥ అగ్రజుల యభిప్రాయంబు ననుసరించి
నడచుటయె విధియని కనిష్ఠుడు పచించి
వాడు గయుదూరముగ యోచన మొనరించి
యానముగాదు చిత్తసరసోని వ్యవహరించి॥

బల— కళ్యాణి—రూపకము.

1 వింటివా? తమ్ముడా ! ॥వింటి॥
2 తుంటరులగు పాండుసుతు లంపిన సందేశము ॥వింటి॥
3 ఎవరికి దాయలమగూర్చి । యీ రాజ్యమీయ దలచితివో
యెవరిని ధర్మవర్తనులని యెన్ని మేలు జేసితివో
యెవరిని ప్రాణసములుగా । నెంచితివో బాలాజడా
పవరదాయ । యట్టివారిపుడు మనకు బగవారైరి ॥వింటి॥

వాసు—ఎంతచిత్ర మెంతచిత్రము! మహాలోకకారణము ననుసరించిన నా
కే యెగ్గుతలంచిరి.

సాత్య—అన్నయ్యా! మీకెగ్గుదలంచువారు మేమెందరు.

వాసు—అమ్మాయీ సుభద్ర! నీవుగని యభిమానమును జూచితివా?

సుభ— సవరో—ఆది.

1 అన్నా! వినుమా! విన్నపమొక్కటి ॥అన్నా॥
2 ఎన్నరాని కరుణాకర సహృదయుడ। నీవనిన నే వేడుకొంటినో ॥అ॥
3 నా మొగమైన జూచి నరుని గరుణింపుమో ॥అన్నా॥
4 నానోటిపాలు గుడిచి! నన్ను ముద్దుగ బెంచి
యానరునకు గూర్చి । నట్టివాడ వీవెకా

తాన్నొనర్చినట్టి మంచి కార్యము। దన చేతులతో శాప చేసిన
గ్లైనను నిందించుటగలదో। యన్నా! నీకట్టికీర్తి వలదో ॥అన్నా॥

5 కోపయశమబ్బునని। యాలోచించిరిగాని
కనుటన్నదెలిసి నన్ను। గదియువారలే? పోనీ
గంధమలనాగ సుపుకు కుమా। ప్రసన్నమ్ము మేము యత్నపెద్దల
నీక సుస్నక శాపాసుము పిన్నలు। నిగాక పాలితగాలాక్షి ॥అన్నా॥

వాసు— ఖమాచి—రూపకము.

1 చాలును పోదాము సుభద్రా! తనకా చేసిన సుభద్ర చాల్ ॥చా॥
2 శూలిని డ బోరినట్టి। శూరుడుగాను ఖలు
కాలకేయుల జంపిన। ఘనుడుగాను సుఖమునగను ధృతి
నాసుచాల్ ॥చా॥
3 గొల్లవాని పాలిబ్రతికి సేవ్యగాని దలగాయుము
పిల్ల గ్రోలగానినట్టి। గొల్లవాని నరుని
పిల్లగాని జాలినట్టి। బ్రతుకుదు నే?
గొల్లగానికిని నీ। గొల్లభుజము నట్లనము ॥చా॥
4 మాకంపినము దనకు మేనమామ యనవో కొనకతప్ప
కిరీటిని సముకూర్చుట రెండనతప్ప
సాటివారలను నే। చిన్ననాటనుండి చెలిమి జేసి
బోటీ! మేలొనరించుట। మూడవతప్ప పోర
పాటున నే బోప్పున। బాలాకి జేసె తప్ప
పార్థునికి తప్పా। క్షమియింపు మనుచు నిప్పుడు॥ ॥చా॥

గీ॥ మగని క్షేమంబు గోరుట మానవతుల
నైజమే నిన్ను దూరుట నాదితప్పు
మున్నుగా వచ్చు పీనులకన్న వెనుక
వచ్చు కొమ్ములు వాడిగావా? సుభద్ర॥

అభి— నవరోజు—రూపకము.

1 నల్లమామా! నల్లమామా॥ ॥నల్ల॥

2 తల్లి మొగమైనజూచి । తండ్రిని గాపాడుమో ॥నల్ల॥
3 నీతితప్పినవారలని । భూపాలముం దప
ఖ్యాతి వచ్చెననుచు । భీతిని రీతిని జేసిరి
నీతో బోరాడ రెపుడు వారు । నిందలకును భయపడుచున్నారు
జగన్నాథా! నిన్నే నమ్మినారము మేము దరము
నీ వారము పాలిత బాలాజీ! నిదే భారము

(బలరామునివంకజూచి)

5 చెల్లనూమా! చెల్లనూమా
6 తల్లి మొగమైనజూచి నీతప్పులనుగాచలేవుమో॥ ॥ చెల్ల ॥

బల—అభిమన్యా!

ఉ॥ క్రిన్నని దట్ట కష్టములు గాంచియు నిక్కపు కుందనంబువలె
నన్నెన పాండునందనుల నైజము నట్టికి చెల్లను సద్యశో
పాన్నెకనన్ను వారలకు బుట్టిన యట్టి ప్రదర్పు పోకనం
కుమ్మరి వాని మానమునకున్ జనసమ్మతి చెంబుకుంపునే?

(ఇట్లు తిరస్కరింపబడి సుభద్ర కుమారుని గోడ్చి ఏడ్పుచుండ)

రుక్మి—అమ్మా సుభద్రాదేవీ! నీ మొగము చిన్నబోవుటకు కారణమేమి?
సుభ—సు॥ వదినా! యేమనివిన్నవింతు వినుమా ప్రాణేశుడా క్రీడిపై
మదినల్కందగొని యున్నవాడిడె నిసీ వేమారు మున్నర్థించి నే
పదపద్మంబులబట్టి కావుమనుచున్ బ్రార్థింప గ్రుద్ధాత్ముడై
వదలుచున్నను మూరవచ్చితిని నా ప్రారబ్ధమెట్లున్నదో॥

రుక్మి— సాకీ—త్రిపుట.

ఇంత చింత జింతింపనేలనే ॥ఇంత॥
కాంతునితోడ దెల్పి నీవ తడబడ్వేదనె సుభద్రసి ॥వింత॥
బాలాజీదాసావనుడౌ॥ బాలగోపాలుని
మూలిన నేనుండగ । నా పాలిటి మాటచెల్లింపడ

స్త్రీలు గీచినట్టి గీటు మీఱిన వారలు గలరె సీ తెలుగ
వెలతాంగి నారీజన లోలుండగు మీ యన్న యనగ నెంత॥ సు॥

సుభ—వదినా! నీదే భారము (అని చనియె)

నాసు—సీ. అరకల్లరుస జూడనగు లేనగవు తోడ, పేడ్క బుట్టి చెనీ చూపు
తోడ। అగపడి యాగపడనట్టి నాయుకతోడ, భ్రూమధ్య
మున జొక్క బొట్టు తోడ। నెమలిక ట్టు కట్టంగునగు కంచుకము
తోడ, చెంగావి క్రొంబట్టు చీరతోడ। అందె చప్పుడు లీను మం
దయానము తోడ, సొగసు కుందగు కుళుల్కు నగలతోడ

గీ. తను ప్రాపు బుట్టినట్టి నెత్తావి తోడ
చూడదగినట్టి యౌవన స్ఫూర్తి తోడ
భ్రాంతి గలిగింపగల సౌందర్యము తోడ
రాగ గడు సంతసించితి రాజవదన.

రుక్మి—(పైటసవరించుకొనుచు) మీకొక సంగతి విన్నవింప నరుదెంచితిని
నాసు—చెప్పబూనుకొన్న యంశమేది.

రుక్మి— హిం॥ కాఫీ — ఆది.

1 చాలు చాలు మానుమో నా ప్రియా॥ చా॥
2 బాల్యప్రాయమునండి ధనతృష్ణ సంపాదించి
కాలము ద్రోయు। మీ భావము గారా? నా ప్రియ॥ చా॥
3 నిరపరాధ యోగ యయా। పరయాసి స్వేతహాయు
తెలుగక శరణమిచ్చి మానుమో నా ప్రియ॥ చా॥
4 నీ యాదగ్యామా నేడు! నాయందు బిడ్డగోను
కుయ్యాలింపగ లేక వచ్చితి నా ప్రియ॥ చా॥
5 మగడు నా గుణము చూ। మాట చెల్లించుటకిద్దు ●
సగధర నాముద్దు చెల్లింపుమో నా ప్రియ॥
6 తగదు తగదు పట్టు। దలబాలాజీ సింగడబుట్టు
మొగమైన జూచి కినక మానువెరా నా ప్రియ॥ చా॥

వాసు— కాఫీ - ఆది.

1 పదవే చాలుచాల్ రుక్మిణీ॥ పద॥

1 పోదమ వేదండయానా! జాణా!॥ పద॥

3 నా దయాన! చేసినట్టి మేలు । నాయింటికి శ్రీ దమోదరులగు [illegible]
పాండవులను గాచితి [illegible] దానవైరి చెద॥

4 అల్ల సభలోన బాలాజీవే । [illegible] రుక్మిణీ
జల్లలన గదా సిగ్గుమాలిన [illegible] దగునని॥ పద॥

రుక్మి— దేవా! నన్ను దిట్టినను విజయుని గావుము.

వాసు— ఇందునిమిత్తమై నిన్ను దిట్టకపోయితిని; పాండవులను గొట్టకుందునా.

1. సీ॥ నినగవులు సిబిత [illegible] చూపులు । నీ చెరగు సవురించుకుంటుల్
నినేర్పులు నీ [illegible] వినయములు । నీ చక్కని పలుకులు వేసంగుల్

2 [illegible] మాంచెదా [illegible] । మొనసి [illegible]
[illegible] స్త్రీలోలుండ [illegible] మోహ [illegible]

3 పురుషులు తెగువులు ధర్మము [illegible] । పురుషావతులకేల
నరుని [illegible] డ [illegible] యుద్ధంబు [illegible] నీ ! [illegible] జనుమీ తేళ॥

రుక్మి— గీ॥ తెగుననని వచ్చినందుకు [illegible] ధర్మము
ప్రేమ నిపాటిమాట చెల్లింపవలెను
గడుసు వేసము వేసి మోసాంతి చెల్ల
నడిపి పోకురు మగవారి నమ్మరాదు॥

(అని చనియె నంత గృహమునకు [illegible] సహాస్తురాగ నొసన్న [illegible])

ధర్మ— తమ్ములారా? శ్రీకృష్ణుండు సభకు వచ్చుచున్నట్లున్నది.

అర్జు— పాండవాగ్రజా!

శ్రీరాగము - ఆది.

1 భయమేలా? నయశీల । గయుని కేల కరుణాలవాల॥ భయ॥

2 దయమాని బాలాజీవనిధుని । యుద్ధమునకు నంపినగాని నేను॥

3 మూడుకనులవాని మొగ్గరంబున । నోడబుట్టె కాలకేయుగర్వము
నాడ బెరికినట్టిసిరయనుగుప్తైనోదోడు పార్థుండమీకు॥ భయ॥

ధర్మ—తమ్ముడా! అర్జునా! యుద్ధమునకు సిద్ధముగా నున్నారము.

కృష్ణార్జునుల సంగమము.

వాసు—అర్జునా! కాంభోజి - రూపకము.

1 దూరమాయెనో చెప్పుమా పార్థ॥ దూర॥
పోరునా గోపాలునితో మోసగింతువు దూర॥
2 మునుపటి ప్రేమ యిదేనా । మనవారల నెరిగి
నేను నైపినవాని పుట్టినింపు కలిగి॥ దూర॥
3 శిష్యులాలపించి గెల్చిన పని సర్వమును
బహుమానముగ వచ్చిన విషపిత సమాన॥ దూర॥
4 సంపూర్తి మాటనుజూచి కీర్తిపట్టెను
సద్దు [illegible] భూమికి [illegible] త్రమమున॥ దూర॥

అర్జు— దేవా! నీ విప్రు బలవంతుడనుట కొట్టిపడగ లేదా
మనకుగల స్నేహమైత్రి మఱువ లేదా
రాజునకు సమ్మానము అందినాగుట
మానజాలను క్షత్రధర్మము మనకుంద॥

వాసు—అర్జునా! నా మేనత్తకు కుమారుడవయ్యు నా చెల్లెలను మనువాడి నావాడవనుకొనుచుండగా నా యాజ్ఞ మీరుట నీకిది తగునా? రాచరణము కర్తవ్యమే? సమస్త జనులలో నన్ను బరాభవింపుట నీకు న్యాయమే?

అర్జు—స్వామీ! మీ రెరుగనిది లేదు. నేను సమరోత్సాహమునందుంటినో చింతాభరస్వాంతుడనై యుంటినో నీవే యెరుంగుదువు.

వాసు—ఔను నిర్నిమిత్తవైరమునకు నిజవిచారము నీకు గల్గిన నింత సాహసింతువా? బాల్యస్నేహితులమగు మన కిర్వురకింత పగ గల్గుటచే లోకం ఆశ్చర్యపడుచున్నది. నీ హృదయధర్మము నీలో కవియుద్ధ కార్యము లే చెప్పుచున్నవి. బలరామకృష్ణులు నీకు

దృఢప్రాయులుగా దోచుచున్నారు. మేమెంత నీతిగాని వా
రైనను నీభావములోగలము కాక పోదుసుగా!

అర్జు—దేవా! మాదగు పాండవులకుంగల యీ నిమిత్త విరోధమునకే
చింతింపుచున్న నీవిట్టి గాలాంతరములచే నేల బాధించెదవు?

వాసు—అయ్యో! బావా, ఇంతకే ఇట్లు తొందర! ఇది నాకు తెలియు. నీస్వభావము నిష్ఠా
తాపకారము. నాచేతనైన తెలివికి సుభద్రాప్రయాణముచే రా
యబారము మాపి యెట్లైనను సంధి చేయదగ్గునని యాగించి సన్నా
హింపక తుదకిట్టి తెచ్చితివి. నీకిప్పుడు వ్యసనముగ ప్రబలమాయెను. నా
వెంట వ్రమునకియ్యకొనక నీయ్యనునకు గాలదోషము దెలిపి.

అర్జు—దేవా! నేనింక నీతోకలహ మాడనుగాని ప్రయత్నముచేసి
పుమనీ వతిఁ మానమాపి సంతసించనైతిని.

వాసు—అయ్యో? నేనా తిట్టినాను? నా పిచ్చనెప్పిన మాటలు
నీచెవికెక్కుట నెట్లు

బేహాగ - ఆది.

ఆయినగాని నేవచిత్తు నాలకింపుము

గయుని నీవడిగిన్న మేలుఫల్గుణ కిల్బిషాన విత బాలజపైనిల్చె ॥సు॥
కొలువునను సల్ప్రద్రోపది । కోక తొల్బి
గలుకు నిగారిష్ప లక్క । కొంపగా వ్రప
ఖలులు భోజనమున విషము । గలిపి పెట్టినారు
నిలిచి భీముచే జరాసంధు । నిజంపించినాను
చెలికాడ మీకు పలుకరా పగవానికైనా దేవమె ॥ట్లు॥

వ. కృష్ణుని యవసరము తీరినదని గ్రామాంతస్సరాక రించినాను. యేరు
దాటి తెప్పగాల్చినట్లయ్యె. నింత విశ్వాసవిహీనులు యెటులగునైతి.

అర్జు—దేవా! నీవనేకోపకారములు చేసినమాట సత్యము. వానిని ద
లంచి మమ్ముదెప్పిన కార్యమేమి ? మేము విశ్వాసము గలవార
మో లేదో లోకమెరుంగు. మఱియు ప్రస్తుతాంశ మాలోచిం
ప వలయు. నీరుపోయినపిదప గిట్టుగట్టిన లాభమేమి ?

వాసు—అర్జునా! శరీరమనిత్యము. మాటశాశ్వతము. ఉపకారము లెన్నియో చేసిన నన్నిగతి నిరాకరించితివో పాండవులు విశ్వాసఘాతకులని పలికెదరు గాన గయుని విడువుము.

అర్జు—ఉ॥ ఇట్టులు శాశ్వతంబొడలు మాటలటంచు వచించినట్టి మీ
మేటిపదాబ్జముల్ దలచి నే మదిదిబ్బరగాక; నేడు మో
మోటమునన్ గయున్ విడువ భూజనముల్ మమునిందసేయరే
మాటికి పాండుభూవిభుకుమారులు ధర్మపరుల్ పటంచు కేశవా॥

వ. కృతఘ్నుడను నిందకన్న నధర్మాత్ముండనునింద గొప్పది.

వాసు—1 తే॥ అసమశరవిభవకుకన్న మును కురాజులన్న లాభములు నున్న
నానుసిరితిగావింప దేవతాపులకు ప్రభుజేయుచున్న
2 శ్రేయసాముడనైతి వేమి నేజెప్పినగతి జేసినన్
యాయశోగరిమ యొంటి వేనినిముత్తిలోకముల నేకములొందవా॥

అర్జు—1 చ॥ చనినరాజసూయురాజులు భూచక్రమ్మును బాలించి
కొ. పోయిరే వారలనుమూటగట్టుకొని ప్రదక్షిణార్జించి
2 తెలసధర్మమార్గాచరణమున గలిగినసత్కీర్తిమ్ము
కలదే భూపాలురకు జేటెడి శాశ్వతమైనదిగనిజమ్ము॥

వాసు—అహాహా! నీవంతధర్మమార్గానువర్తివి నే నధర్మపరుడనా? మానినీపుంగవులకన్న విరాగివలె నిప్పట్టుచున్నావు. అంతరాజ్యభోగేచ్ఛ లేనప్పుడు రాజసూయమహాధ్వరము జేయబూనినప్పుడు రాజన్యులజంప నేల? వారిధనరాజ్యంబులుగొన నేల? ఆమాటలకేమి నాకుపకారమొనర్చువాడు నీకుపకారము జేసినట్టుగాదా? నాకవమానము వాటిల్లినప్పుడు నీకుగల్గినట్టుగాదా? నీకార్యము లసంపివిగానెంచి నడచుచున్న నీవిట్లు నేయందగునా? గాన గయుని విడువుము.

అర్జు—దేవా! నీవానతిచ్చినదంతయు నిజము కాని యధర్మఫలమబ్బునను వెరపునాయుల్లమున గల్గుకొని యున్నది. మఱియు

సీ॥ ఆడితప్పుటదోసమనికదా త్రైశంకవుఁడు, డలమాలసేవకుండయ్యెనాఁడు
ఆడితప్పుటదోసమనికదా శిబిమేను, విచ్చిమాంసమునొసఁగెనాఁడు
ఆడితప్పుటదోసమనికదా దశరథుం, డనుంగుఁదనపుత్రుఁ దనుపెనాఁడు
ఆడితప్పుటదోసమనికదా బలిచక్రి, పతిరాజ్యమెల్ల వదలెనాఁడు
గీ॥ దూరిను నరుల మాటున్నగారు దప్ప
నాడ లేకయె యాడఁబలుకంగినారు
నీవెఱుంగనిదేమి నాభావమరయ
కదిపిచూచుచుంటివా కమలనాభ॥

వాసు—అర్జునా! నేనెన్ని తెఱంగుల జెప్పినను పట్టినపట్టు విడువకుంటివి. నేనెవ్వరినని తలంచితివి. చూడుము (అని విశ్వరూపంబును దాల్చునంత)

అర్జు— నాదనామక్రియ - ఆది.

1 తరియించెను నాజన్మము ॥తరి॥
2 పరమాత్ముని దివ్యరూపంబుఁగంటి
3 సదానందయమీంద్ర హృన్నివాసుని । సకలామరదుఃఖచయ నిరాసుని । చిదానందరూపుని బీ. బాలాజీవరదుని గంటి నేఁడు॥త॥

వాసు—అర్జునా! ఇంకనైన గయుని విడిచెదవా?

అర్జు—కం॥ పావన పాండుకులంబున
నావిర్భవమై జగత్త్రయంబేలెడి నీ
నావిరి నెచ్చెలినై నే
గావింపగఁజాల నేఁడకార్యము భావా॥

వాసు—నా మది చూపుటయు ననర్థమే తెచ్చెనా?

అర్జు—దేవా! చతుర్దశ భువనాధారుఁడవు
1 తే॥ నీదివ్యతేజమాలోకింపగ నేధన్యుడనైతిని భావా
యోదయానిధీ! నిన్నెదిరింపగ నూహఁగల్గియున్నదిదేవ॥

వాసు—అర్జునా! గర్వాంధకారము నీకన్నులం గప్పుట నిట్లనుచుంటివి. నన్ను గెల్వగలవా?

అర్జు—దేవా! జయాపజయము లెవరు స్థిరపరచగలరు

1 తే॥ పోరునను నేగెలిచినట్లయిన జూరగొందు ఘనతరకీర్తి।
వీరస్వర్గమైనఁ గాందు ననిలోఁ జారిన నాకాహ్లాదయువతి

వాసు—ఓకృతఘ్నుఁడా! నినాపద్బాంధవుఁడవని నమ్మి నినుగాలమ్మున గౌరవులతో నిష్కారణవైరము దెచ్చుకొంటి నీవింతవాడవని యెఱింగిన నే జాగరూకతఁ నుందును.

అర్జు—దేవా! మించిపోలేదు జాగ్రతగ నుండ దలచుకొన్న నుండ వచ్చును.

వాసు—మూర్ఖుఁడా! నిమర్త్యగయాప్రసంగము లావలఁగట్టిపెట్టుము నీవు నాకు బాంధవుఁడవు గావు, నీముఖముఁ జూడఁ దగితి ముదపు నా వలకుం బొమ్ము (అని కాళ్ళదన్ను)

అర్జు—సీ॥ వసుధలో బలిచక్రవర్తి కాయుఁడై, తలమీద నెద్దానిదాల్చినారో। జనకాద్రిరాజులు దశయుల బెండ్లిచేసినవేళ నెద్దాని గడిగినారో। తమపెండ్లివేళ సీతారమాకాంతలు కడగంట నెద్దాని గాంచినారో। యుత్తీర్థమగుపత్ని వియద్గంగ లెద్దాని, సంఘర్షమున గీర్తి సంపినారో

గీ॥ అట్టినీమృదుపాదాబ్జ మమలచరిత
రాతిగతీనున్న నాశరీరమునునంటి
నవసయుండును గావున నాకొసంగు
ముత్తెదను నీకు శ్రీరమాచిత్తచోరా॥

వాసు—ఓరిమూర్ఖుఁడా! రోషలజ్జాపరాక్రమహీనుండవై పాదము ముత్తెద నిమ్మంటివి ఇదియా నీపౌరుషము.

నాటకురంజ—రూపకము

వాసు—నాయెదుటపల్కలేవు నరా। నాయ కాధమా పో ॥నా॥
కాయజారివనుకొంటివో। కానుకాను పోపో ॥నా॥

అర్జు—నీవసంగి నెంత నమ్మితి తస్కరా పోపో ॥నీ॥
ఆవులగాయుటగాదల। యాడుదాని జంపుటగాదు ॥నీ॥

వాసు—నగజాపతియగు హరుడొసంగిన యస్త్రములనన్ని
పగవహించి రాబోకుము। బవరమునకు పో పో॥ నా॥

అర్జు—నగజాధవుడనుచు హరునిగనుచుండెదవు నీవుపూర్వ
ముగ స్త్రీరూపుడవైనప్పుడు జరిగినసంగతు లె
ల్ల గనుంగొనేల నీమాటలు నెరుగుదు నీవుం
డగు నరకాసురుడని సన్నుతించెదవి కాబోలు॥ ని॥

వాసు—అటులనుకొనలేను సఖ! గుటిలాలక కోకలొల్వ
నిటునిటుజూచుచు నూరకుండుట యనుకొంటివి గాని॥ నా॥

అర్జు—న్యాయమునకు నిలుబడి। యుంటివె యుంటిమి గాని
మాయవిన్యాసాంతము మామకగతిమిగను పోపో॥ ని॥

వాసు—వలకొని వీరులు గాజులుధరించలేరు నా
వలు చేతులలో నీవు। నలిగిపోకతప్పించుకొనుము॥ నా॥

అర్జు—గోపికలను గాగలిగి! గోవుల సంరక్షింప
నీపాలిచతురున్నన్ని పట్టికవచ్చు నాపూడైన
నీపాలుని రంగన్నన। నిగిరి లేవు గాలా
జీవాలా! గాంచినమన్ను। గాపాడుకొమన్ను పోపో॥ ని॥

వాసు—(కోపముతో) ఏమేమీ ఇట్టి క్రొత్తమర్యాదుడవై నడుచు
న్న నీశరీరము నిప్పుడే మదీయచక్రమున కెరజేసెదగాచికొమ్ము

అర్జు—నీచక్రసమమగు గాండీవమున్నది.

వాసు—(నవ్వుచు) ఓయిమూర్ఖుడా! జంతువుల నంతపుచ్చు కిరాతుని
చందంబున విల్లుచేబూనిన మాత్రమ్మున నెవరికి భయముకలు
గును.

అర్జు—ఔను? నేగిరాతుడను. నీవు గారడివిద్యలవాడవు. గనుక నే
గారడివానిచేతనుండు పెనుమువంటి చక్రమునుబట్టి నీవును, హా
లికుని తెలుంగున నాగలి మూపునవైచి తిరుగు మీయన్న బల
రాముడును నా నాకు వెఱపుగలిగింతురా?

వాసు—దుష్టుడా! లోకపూజ్యుండగు నాసోదరుని దూరుచుంటివి నిజము

క. మానదు జూదంబాడుట
మానదు మా యన్న పికిలిమాటలు పార్థా
అర్జు — మానదు మదిరాపానము
మానదు మాయన్న పాపమార్గము కృష్ణా॥

వ. చిరసహవాసము జేసియు గప్ప పద్మసౌరభమును గ్రహింపజాలనట్లు చిరపరిచితుడవయ్యు నీవు మదీయ సోదరుల వైకమత్య మెఱుంగవైతివి. మాకెన్నడు మీరు సాటిరారు.

వాసు — అర్జునా! నిజము. నిజము.

బేహాగ్ - ఆది

1 చాలుచాలుపోపో మీపసందు దెలిసెరా॥ చా॥
2 మూలనాడెదవా నన్ను దులుపరా। మీరందరు నిలువ వేఱోలగ
మున జెలువవలువ। లాగిన మీశౌర్యం బెఱుబోయె॥ చా॥
3 కూడుగుడ్డ లేక బిచ్చమెత్తుట। నాడువారిచే జీవాల్లుబడుట
వేషము జెడియడవులబడిదుంపల। నూడబెరికిపందులగతిమెక్కుట
పాడిదప్పి పాలిత బాలాజీ। పాదంబులపై నొఱగుట మీకై
గోను లేపురోక్క దాసిగూడుట! జూడగ మీకేతగు నివరికగు॥ చా॥

అర్జు — దేవా! నీవనునది నిజము.

సీ. ఇతరులకరి బిచ్చమెత్తి యుంటిమిగాని, చెనటిరక్కసుని యాచింపలే
దు। అన్నము లేకున్న నట్లయుంటిమిగాని, కోరియుచ్ఛిష్టంబు గుడు
వలేదు। మగువలుపొమ్మన్న మఱలియుంటిమిగాని, తెఱవకాల్లాపు
లదినుటలేదు। బట్టలేమిని నేల బవళించితిమిగాని, సతులచీరెలుగొని
చనుటలేదు। దుంపలదిని పొట్ట నింపుకొంటిమిగాని, పందిచేష్టలు
మాకుబట్టలేదు। కారుకానలలోన గనునించితిమిగాని, యింతికై
మొలుగత్తి యేస్వలేదు। దైవపాదములనొత్త దలకొంటిమిగాని,
నిరుపేదపాదముల్ నిమురలేదు। జననియానతి ద్రోయజాలమైతిమి
గాని, తల్లికుత్తుకబట్టి తఱుగలేదు.

గీ. కూపమండూకమను మీనకూర్మములకు
కాననదురగాఖు పంది సింగంబులకును
చులుకనై యుండ పట్టణంబులవసించు
నరులు నిందించు టబ్బురమె నందతనయ॥

వాసు—ఓయవివేకీ! నేనొనర్చిన యుపకారము లన్నియు నీద్వేషబుద్ధి చేత నపకారము లెట్లయ్యెనో నాలీలలు నీకు దుర్నయములట్లు దోచినవి. వేయేల! యుపకారతలంపు కలదా? లేదా?

అర్జు—వినుమను.

సు—అర్జునా! ఇదిగో నాప్రతిన వినుము

గీ॥ నేనె సర్వలోకనిర్మాణపాల
యము లొనర్చు నీలీలా స్వభావ నేని
నాసురనర్తనమ్ము నగ్నవైరి నందనా
నిన్ను గాంచిందు నేడు మోహమున॥

అర్జు—మాధవా! నాప్రతిన వినుము.

గీ॥ ఉత్తమస్త్రీకి జనియించియుంటినేని
న్యాయశీలుసతమ్ముండనైతినేని
నీపదమ్ములనమ్మితినేని నేడు
విముద మొనరించు నా యంబకములు శౌరి॥

వాసు—అర్జునా! నీపని సరి.

అర్జు—మాధవా! కడతేరితివి. (అని పాశుపతాస్త్రంబర్జునుండును వారి చక్రంబును బట్టుకొని యొకరిమీద నొకరు ప్రయోగించు సమయమ్మున)

సీ॥ నల్లనితునకతోడ తెల్లనిమ్మయితోడ, వెల్లెద్దుతోడ జాబిల్లితోడ
మూడుకన్నులతోడను మ్మోవాల్తోడ, బులితోలుతోడ విభూతితో
డ। గంగడగోడ్డుతోడ గట్టుపట్టుపుతోడ బసితేడితోడ మిన్నాకతో

డ॥ చిలువసొమ్ములవాఁడ నలువప్రియవాఁడ, మలవింటివాఁడ మిం
జెడలవాఁడ

గీ॥ ముప్పాలసుదిండ్ల జంపిన గొప్పవాఁడ
దక్షుముఖనాశకుఁడ త్రినేత్రలక్షణుఁడ
వలిమలల్లుఁడ నుడు వేడ్క వచ్చినాఁడ
కత్తి కరివేల్పులకుఁగల కయ్యముడుప॥

శంక—అర్జునా! ఆగుమాగుము. శ్రీకృష్ణా! శాంతింపుము.
వాసు—మహాదేవా! గయాపహారుల తప్పులు సహించి వదలదగినవి కావు.
విడువుము.
అర్జు—భూతపతీ! తప్పంతయు కృష్ణునిదే
శంక—నందనందనా!

తే॥ ధరణిమీఁద జూడకు స్వామి యటంచు లరయక ముక్కటిక మునితప్పు
నిరపరాధియాన బ్రాహ్మణుఁడే యుంటే స్వామి నీకిది రెండవతప్పు
వాలకిరీటి రెండవదయకుండ నభయమిచ్చె మూఁడవతప్పు
కింహామేల ముప్పూరి లోపబడి నాకు సంధి చేయుటయొప్పు॥

వాసు—మహాదేవా! నాప్రతిన భంగమగును. (అని చనును)

శంక— బేహాగ్—రూపకము.

1 ఎంతటి సంగనాచితనమో యింతికాంతా!
ధృతమందరధరా॥ యో॥
2 కంతుజనకా! అంతయును నీవై సర్వంబు దెలియు
నివాడగితి ఇలాగేని॥ వె॥
3 మూఁడవజన్మమున నెట్టి । మూర్తి వైతివో
నాఁడారవభవమున గల। సడత జ్ఞ ప్తికి దెచ్చుకొమ్ము లెమ్ము
4 ఇట్టియెట్టులెన్నినియైన బెట్టవచ్చును
పట్టుదలమాని కౌంతేయుల జేపట్టి రక్షింపుము । కినుక నెట్టి

ప్రతిన నావలగట్టి గయుని విడిచిపెట్టి సత్కీర్తి। చేపట్టుము
పాలిత బాలాజీ॥

వ॥ మరియు నీసుదర్శనమేగద పాండవుల గాపాడునది.

అర్జు—శంకరా! నాప్రతిన వ్యర్థమగునని చింత (అని చెనువ)

శంక—పార్థా! వినుము కౌరవపించపానను దా యజ్ఞమాలోచింపుము

వాసు— గౌరీమనోహరి—ఆది.

1 నిజముగ చెప్పెద వినుమా॥ ని॥

2 భుజగాలంకార। వృజిన విదూర॥ ని॥

3 గయుడు భక్తుడు। గనుక నతని న
రయుటకై కోటి ప్రతిన చేసిరి॥ ని॥

4 ఈ సమర్థులు పాండవులు నాసఖా। యమున భాసిల్లిరి చెనువా
డుకి వసుధలో నగలదా శశి గలుగుటకు। నీపిటి తెలుగున పా
లిత బాలాజీ॥ నిజ॥

గయు—అమ్మయ్యా బ్రతికితిని (ధర్మరాజును గాంచి)

గీ॥ నగధరుని కాత్మబంధుల గుట వలన
అభయమిచ్చెను మీతమ్ముడగుట నుంకు
మిమ్మొకతమున సన్నుతించెద శౌరి
సత్కృతార్థుడనైతి సునీతిచరిత॥

ధర్మ—గయుడా! భగవానుండగు కృష్ణుండు దయగాని మా ప్రజ్ఞగాదు.

శంక—నిజము నిజము ధర్మాత్మజా! నీకు కావలసిన వరము లడుగుము.

ధర్మ— హిం॥ లౌ డీ—ఆ.

1 శమన వినుత రిపుదమన వృషగమన॥ శ॥

2 అమర వందిత పద। హిమనగజారమణా॥ శ॥

3 రజత కుధర శృంగనిలయా। ఫణివలయా
నిజభక్తహృదయ నీరజదళ ఛాయాప్రియ
రజనీకర శేఖర కరుణాకర। గజచర్మ వసన గంగాధర సాధుజ
నపరిపాలకా। నానమస్కృతులు గొను బాలాజీదాసావన॥ శ॥

వా॥ మహాదేవా! అన్ని కోరికలు సిద్ధించినవి యేలయన

సీ. ఎద్దునెక్కినవాని యెద్దుజెక్కినవాని, నల్లకుత్తుకవాని నల్లవాని
కొండనెత్తినవాని కొండనెత్తినవాని, మాయనేలినవాని మాయకాని
పాముదాల్చినవాని పాముబాల్చినవాని, నేలతేర్గలవాని నేలమగని
చిచ్చుచేగొనువాని చిచ్చులోగొనువాని, కామునిదారుని కామగురుని
గీ. గజదనుజగర్వభంజను గజవరదుని
గగనమే సిగగలవాని గగనవపుని
మొక్కచోటను మిక్కననొక్కమారు
కన్నులారంగ జూచు భాగ్యంబు గల్గె.

శంకర—పాండవాగ్రజ! చాలసంతసించితి.

ఉ. వేడుకనొండె నీవు తలపెట్టిన కార్యములెల్ల దీర్చి సై
దోడుగ నుండి సత్కరుణ నీను గృష్ణుడు గాచుచుండ బె
క్కేడులు నుండు దమ్ములు మహీజనముల్ నినుగొల్వ ధర్మజా
పాడియు పంటయుం గలిగి భాగ్యము నొందుచుండుమా॥

వాసు—తథాస్తు తథాస్తు.

ఆనందభైరవి—ఆది.

1 మంగళహారతి గైకొనుము రమాధవా। యాదవాన్వయజా॥ జయ॥
2 రంగా। పక్షిరాడ్తురంగా। పాలితమాతంగ విదారితకలుషని
చయ జయ॥ మంగ॥
3 సారసదళనయన సుకుమార జలధిశయన
ఘోరదనుజవిదార పారావారగంభీర। కరుణాపరిపాలితగయ॥ జయ॥
4 ఘన పాండవపక్ష రిపుజన గజహర్యక్ష
సనాతనా। నినువినా దిక్కెవ్వరున్నారు। వివసిత బాలాజీహ్వా
దయ జయ॥

సంపూర్ణము.

శ్రీ సీతారామాంజనేయ కంపెని వారిచే తయారుచేయబడిన సుప్రసిద్ధౌషధములు.

చెవిపోటుకు భస్మం:— గురిగింజంత భస్మం చెవిలో వేసి నిమ్మకాయరసం పిండవలయును. చీముకారుట పోటుమానును 0-8-0

సకలజ్వరసంహారిణి:— చంటిబిడ్డలకు చనుబాలతోనున్న పెద్దలకు కొంచెము మిరియాలు తాళిశపత్రి రసముతో యియ్యవలయును 0-5-0.

సుఖభేదిమాత్రలు:— పెద్దవారికి అల్లపురసముతో ఎన్నిమాత్రలు పుచ్చుకుంటే అన్నివిరేచనములు అగును 0-4-0.

కస్తూరిమాత్రలు:— చంటిబిడ్డలకు, గర్భిణి స్త్రీలకు జ్వరములకు సంజీవివంటిది 0-8-0.

నోటిపూతభస్మం:— దీనిని వెన్నతో కలిపి నోటిలో పూయవలయును 0-8-0.

శిరోభారనివారణితైలము:— ఈతైలము రోజుకు రెండుసారులు తలకుమర్దించి మూడు రోజులకు ఒకసారి అభ్యంగనము చేయవలయును. దీనివలన, కన్నులలోనుండు వుడుకునివర్తించి చల్లదనము కలుగజేయును 0-8-0.

వాతనొప్పులకుతైలము:— దీనిని వాతనొప్పులకు, కీళ్ళనొప్పులకు, రోజు మర్దించవలయును 0-8-0.

మాదీఫలరసాయనం:— దీనివలన, గుండెలలోమంట, పైత్యము, అజీర్ణము, పైత్యపుమంట [?], మొదలగువ్యాధులు నివారణమగును 0 8-0.

రోమనాశని:— సీసా 1కి 0-4-0.

అజీర్ణమాత్రలు:— చిన్నపిల్లలకు రెండుమాత్రలు చనుబాలతో వేసిన వాతమును అజీర్ణమును హరించును 0-4-0.

శిరోభారనివారిణి:— సీసా 1కి 0-2-0.

శూలనివారిణిభస్మం:— కొంచముభస్మంనీళ్ళలోవేసి కాలుకుబొట్లు [?] శంకద్రావకము వేసి పుచ్చుకొనవలెను 0-6-0

శ్రీభైరవిమాత్రలు :—యివిరెండుమాత్రలు వుదయము సాయంకాలము, అల్లపురసముతో పుచ్చుకున్నయెడల సమస్తఅజీర్ణములు, జ్వరములు హరించును. 0-4-0.

బాలసంజీవిమాత్రలు:— యివి రెండు నెలలు మొదలు సంవత్సరము వరకు బిడ్డలకు చనుబాలతో పూటకు రెండుమాత్రలు వేయవలయును 0 4-0.

దగ్గుమారణము:— చంటిబిడ్డలకు చనుబాలతోనున్న పెద్దవాండ్లకు తేనెతోనున్న వాడిన అన్నిదగ్గులు హరించును 0-6-0

జంతుహారి: — కడుపులో ఏలికపాములు నులిపురుగులు వున్నయెడల, నేలవేము తాళిశపత్రి రసముతో యివ్వవలయును 0-5-0

గ్రహణిమాత్రలు:— గసగసాల రసముతో గాని, బియ్యపుకడుగుతో గాని జామునకు ఒకమాత్ర పుచ్చుకొనిన, నెత్తురుబంక, జిగట, నీళ్ళవిరేచనములు మానును 0-6-0.

ప్రకటన.

ఈదిగువ నుదహరించిన గ్రంథములు విశాఖపట్నంజిల్లా అనకాపల్లి బి. బాలాజీ దాసు అండు కో అని వ్రాసిన నమ్ముడు.

1	కుశలవ విజయం	రు. 0-8-0
2	గయోపాఖ్యానము	0-8-0
3	ప్రియంవదాచరిత్రము	0-6-0
4	జయప్రద లేక ఘోషాగన	0-8-0
5	త్రైశంకువిజయము లేక హరిశ్చంద్ర	0-8-0
6	నలచరిత్ర	0-8-0
7	సీతాకళ్యాణము	0-8-0
8	రుక్మాంగద లేక యేకాదశీ మాహాత్మ్యము	0-8-0
9	ద్రౌపదీమానసంరక్షణము	0-6-0
10	దయాసారవిజయము	0-8-0
11	సూరదాసుచరిత్రము	0-6-0
12	పురందరదాసుచరిత్రము	0-6-0
13	కృష్ణానందదాసయోగి పద్యములు	0-6-0
14	హరికథేతిహాససంగ్రహము. మొదటిభాగం (పద్యములు)	0-6-0
15	డిటో 2 భాగం (కీర్తనలు)	0-6-0
16	కుచేలోపాఖ్యానము	0-6-0
17	రామదాసుచరిత్ర. చల్లా నాలి నర్స్యగారి విరచితము	0-6-0
18	యామునాచార్యచరిత్ర. సాంత్వాన అళ్వారుదాసరి విరచితము	0-6-0
19	భామినీ విలాసము (పద్యములు) బులుసు పాపయ్యశాస్త్రి విరచితము	0-4-0
20	వసంతయామినీస్వప్నము (నాటకము) డిటో	0-12-0

10437